ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 03 మార్చి, 2026 | పేజీలు : 08

## తాగునీటి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి: సిపిఐ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కలుషితమవుతున్న తాగునీటిని అరికట్టి, దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సీపీఐ గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ అన్నారు. మండలంలోని తమ్మడపల్లి జీ గ్రామంలో సోమవారం సీపీఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 9వ వార్డులోని వాటర్ ట్యాంక్ వద్ద కలుషితమవుతున్న నీటిని, రెండో వార్డులో దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజ్ సమస్యను తెలుసుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా, గ్రామ కమిటి సభ్యులు అజయ్, విష్ణు, రాములు, సోమయ్య, మల్లయ్య, రాజు, గ్రామస్థులు కుమార్, పద్మ, సంధ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌లో గప్ చుప్!

## అధికారులకు క్లాస్ పీకిన నూతన కలెక్టర్
## ప్రజావాణి అర్జీలను త్వరతగతిన పరిష్కరించాలని హెచ్చరిక



**ప్రజాపక్షం/జనగామ:** కొత్త కలెక్టర్ రాకలో జనగామ జిల్లా కలెక్టరేట్ ఒక్కసారిగా నిశబ్దంగా మారింది. అధికారులు సమయ పాలనతో పాటు నోరు మెదపడం లేదు. ఫోన్‌లను సైలెంట్ మోడ్‌లో పెట్టేస్తున్నారు. షర్ట్ వేసుకునే విధానంలోనూ కలెక్టర్ క్లాస్ పీకుతుండడంతో అబ్బో ఇదేందంటు గుసుసుకుంటున్న పరిస్థితి. ఈ కలెక్టర్ వద్ద పనిచేయలేమంటు ఇద్దరు సిసిలు ముందే ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వెళ్లగా వారిని మరి పిలిపించి తన వద్దనే పనిచేయాలని హెచ్చరించారు. ఇక స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లతో కలెక్టర్‌ను కలిసేందుకు రాగా ఒక్కరికే అవకాశం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. గ్రీవెన్స్‌లో జనగామ ఆర్‌డిఓ గోపిరాం షర్ట్ వేసుకున్న విధానంపై అసహానం వ్యక్తం చేయడం, అధికారులు సైతం ప్రజల మాదిరిగానే ముందు నుండే రావాలని చెప్పడం వంటివి కొత్త కలెక్టర్ మార్క్‌కు అద్దం పట్టే విధంగా ఉన్నాయి.
ఇటీవల కలెక్టర్ల బదిలీలో జనగామకు సందీప్‌కుమార్ ఘా వచ్చారు. ఆయన వస్తారనగానే అధికారుల గుండెల్లో రైళ్లు పరుగిడాయి. ఈ కలెక్టర్ వద్ద మనం పనిచేయగలమా అని గుసుసుకున్న వారు లేకపోలేదు. ఇక గత కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ వద్ద సిసిలుగా పనిచేసిన అభిషేక్, మనోజ్‌లు ట్రాన్స్‌ఫర్ పెట్టుకోగా ఒకరిని రఘునాథపల్లికి మరొకరిని చిల్పూర్‌కు బదిలీ చేశారు. కొత్తగా వచ్చిన కలెక్టర్ ఎలా బదిలీపై వెళ్తారంటు తన వద్దనే పనిచేయాలని మరి పిలిపించుకొని క్లాస్ పీకిన పరిస్థితి. ఒక సిసి షర్ట్ చేతులు మలుచుకొగా అదేం పద్దతి అంటు మందలించడంతో ఆయన వెంటనే చేతులకు గుండీలు పెట్టుకున్నారు. ఒక జనగామ ఆర్‌డిఓ గోపిరాం సైతం సోమవారం గ్రీవేన్స్‌కు వచ్చిన క్రమంలో ఫుల్ షర్ట్ చేతులు మలుచుకొని రాగా అధికారి అంటే ఎలా ఉండాలి షర్ట్ మలుచుకోవడం ఏంటని ప్రశ్నించడంతో ఆయన వెంటనే షర్ట్ కిందకు లాగి గుండీలు పెట్టుకున్న పరిస్థితి. గ్రీవెన్స్‌లో ప్రజల వద్ద విజ్ఞప్తులు స్వీకరిస్తున్న నేపథ్యంలో కొందరు అధికారులు గతంలో లాగా వెనకనుండి రాబోతుండడంతో ప్రజలు వస్తున్న ముందు బాగం నుండే అధికారులు రావాలని హెచ్చరించడంతో అందరు అలాగే వచ్చిన పరిస్థితి. ఇక అధికారులు స్వాగతం పలుకుతు బోకేలు, శాలువాలు తీసుకొచ్చినా ఎవరి వద్ద తీసుకేలేదు, కప్పుకోలేదు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వచ్చిన సందర్భంగా మాత్రం శాలువా కప్పుకున్నారు. ఇలా పలు సంఘటనలు కొత్త కలెక్టర్ మార్క్‌కు నిదర్శనంగా నిలిచాయి.

**ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**

ప్రజావాణి ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఘా అధికారులను హెచ్చరించారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్‌తో కలిసి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి గ్రామానికి చెంఈదిన లోకిని కిష్టయ్య తనకు సర్వే నెంబర్ 173లో 7 గుంటల భూమి 324/బిలో 36 గుంటల భూమి ఉన్నందున పట్టా పాస్ బుక్ జారీ చేయాలని కోరారు. కొడకండ్ల మండలం రంగాపురం గ్రామానికి చెందిన నలమాస నర్సమ్మ తాను ఒంటిరి మహిళను అయినందున పింఛన్ ఇప్పించాలని కోరారు. తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన బాషబోయిన ఉప్పమ్మ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం గురించి జఫర్‌గడ్ మండలం రఘునాథపల్లె గ్రామానికి చెందిన ఎడ్ల స్వప్న 1.27 భూమికి తన పేరున మార్చాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా విజ్ఞప్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. భూ సమస్యపై తమ పరిధిలో ఉంటే చేయాలని లేకుండే తొలగించాలని, వృద్దులు తమ కొడుకులతో ఎదుర్కొంటున్న సమస్యలు వస్తే వెంటనే కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు. ఈ ప్రజావాణిలో ఆర్‌డిఓ వెంకన్న, గోపిరాం, డిఆర్‌డిఓ వసంత, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ శాఖాధికారిఇ అంబికాసోనితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు చర్యలు



కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 65 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆయా దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ కార్యక్రమాలకు
# పూర్తి సహకారం అందిస్తా

కలెక్టర్ చాహత్ బాజపాయ్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు చాహత్ బాజపాయ్ ని సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలకమండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణపై సభ్యులు కలెక్టర్ కు వివరించారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని సందర్శించవలసిందిగా ఆహ్వానించారు. పాలకవర్గ సభ్యులు కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, పూలమొక్క, మెమెంటో మరియు రెడ్ క్రాస్ ఏజీఎం పుస్తకాన్ని అందజేశారు.కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ రెడ్ క్రాస్ కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ కార్యకలాపాలు ఆదర్శంగా నిలిచి, జిల్లా మొదటి వరుసలో నిలిచేలా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు డాక్టర్ మాగంటి శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ సి.ఎచ్. సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి భవనానికి స్థలం కేటాయించాలి



ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో మంజూరైన అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణానికి తక్షణమే స్థలం కేటాయించాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత వినతిపత్రం అందజేశారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి స్వంత భవనం లేకపోవడంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణానికి మంజూరు చేసినప్పటికీ స్థలం కేటాయింపు లేక పనులు ప్రారంభం కాలేదని వివరించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ రాహుల్ శర్మ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఉప సర్పంచ్ దండుకు సన్మానం

ప్రజాపక్షం/నడికూడ: 10వ తరగతి మిత్రుడు క్లాస్ మేట్ దండు లక్ష్మణ్ హనుమకొండ జిల్లా నడికూడ మండలం సర్వాపురం గ్రామ ఉపసర్పంచ్,నడికూడ మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గా ఎన్నికైన సందర్భంగా 10వ తరగతి క్లాస్ మేట్స్ అందరూ పాల్గొని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కారం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు రావాలని కోరుతున్నామని మిత్రునికి సన్మానించడం సంతోషంగా ఉందని మిత్రులు తెలిపారు.

## పదవీవిరమణ అనంతరం కుటుంబ సభ్యులతో గడపండి



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల కోసం సమయం కేటాయించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల శనివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్పెక్టర్లు సిద్దయ్య, సాంబారెడ్డి కనకచంద్రం, సయ్యద్ చాంద్ పాషా,లింగారెడ్డి,రాజు ఆర్.ఎస్.ఐ మహమూద్, ఏ. ఆర్. ఏ. ఎస్. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్ళు రమేష్, రాములు వున్నారు. ఈ సందర్భంగా అదనపు సీపీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్,ఆర్. ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మోటపలుకుల రమేష్

ప్రజాపక్షం/భూపాలపల్లి : జిల్లాలో వివిధ రంగాలకు చెందిన కళాకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వమే కళాకారులను ఆదుకోవాలని కోరుతూ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో జిల్లా ఐడీఓసి కార్యాల యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, కళాకారులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని మోట పలుకుల కోరారు.కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, 50 సంవత్సరాలు పైబడిన కళాకారులను ప్రభుత్వం గుర్తించి పెన్షన్ ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలను ఆటపాట రూపంలో ముందుకు తీసుకెళుతున్న కళాకారులకు ఆదరణ కరువుతుందని, వెంటనే వారిని ఆదుకోవాలని కోరారు. క్రీడా రంగంలో కోట ఉన్నట్టుగా కళాకారులకు కూడా ఉద్యోగాల్లో సాంస్కృతిక కోటలో అవకాశాలు ఇవ్వాలని, సాంస్కృతిక రంగంలోని వివిధ కళా ప్రదర్శన నాటక జానపద సాంప్రదాయ వృత్తి సంయుక్తంగా గిరిజన వీధి కళాకారులను ఆదుకోవాలని, సాంస్కృతిక రంగానికి ప్రత్యేకంగా ప్రభుత్వం 1000 కోట్ల బడ్జెట్ ను కేటాయించి కళాకారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కన్వీనింగ్ బాడీ సభ్యులు తాళ్ల పోషం, పిడుగు సారయ్య, అడివర్ల శ్రీనివాస్, బండి మురళి, జడల రాజేశ్వరి పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న వివోను తొలగించాలి



ప్రజాపక్షం/చిట్యాల: మండలంలోని గాంధీ విఓ లోని మహిళల పై వేధింపులకు గురిచేస్తూ అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్న విఓఎ రమా ను తొలగించాలని జిల్లా కలెక్టర్ కు, డీఆర్డీవోకు మహిళలందరూ పిర్యాదు చేయడం జరిగిందని మహిళ సంఘం సభ్యులు వెల్పుల లక్ష్మి, బండ కవిత, సంఘ సభ్యులు తెలిపారు. సోమవారం మహిళలు మాట్లాడుతూ గాంధీ విఓ లోని విఓఎ కట్కూరి రమా మహిళ సంఘాలకు బ్యాంకు లోనూ ఇప్పించకుండా సంవత్సరకాలంగా ఇంటి చుట్టూ తిప్పుకుంటూ, లోన్ ఇప్పిస్తే ఒక లక్షకు ఒక వేయి చొప్పున సంఘానికి 15 వేల రూపాయలు ముందు ఆమె చేతిలో పెడితేనే లోన్ ఇప్పిస్తూ పేద మహిళల మీద డబ్బులు వసూళ్ళు చేస్తున్నదని, ఇదేమిటని అడిగిన మహిళలను విఓఎ, ఆమె భర్త భూతులు తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పేద ఎస్సి మహిళలమైన మాకు ప్రభుత్వ పథకాలు ఏవీ మా దరికి చేరకుండా విఓఎ రమా,విఓ అధ్యక్షురాలు ఇద్దరు కుమ్మక్కై మాకు రావాల్సిన లోన్ లు వారిద్దరే తీసుకుంటూ అప్పులు కట్టకుండా మా విఓని నష్ట పరుస్తున్నారన్నారు. వారి తప్పుడు పనులను నిలదీస్తే మమ్మల్ని భూతులు తిడుతు లోన్ కోసం విఓఎ దగ్గరికి వెళ్తే నా ఇంట్లో మీరేమైనా ముల్లెలు దాచిపెట్టారా అంటూ రోడ్డు మీద మా బుక్కులు, మా ఫోటోలు చింపి మమ్మల్ని అవమాన పరిచిందని మహిళలు కలెక్టర్ దగ్గర విలపించామంటు తెలిపారు. ఇటువంటి ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్న విఓఎ రమాని నిలదీసి మా మేలు కోరి మా సంఘాల మహిళలకు అవగాహన కల్పిస్తున్న కొత్తగా వచ్చిన సిసి రమణాదేవి పై పనికి మాలిన ఆరోపణలు చేసి సిసీని మా మండలం నుండి ట్రాన్స్ఫర్ చేయించారంటు ఆవేదన వ్యక్తం చేశారు.మా సిసీ వచ్చిన 4 నెలల్లో మేము చాలా విషయాలు తెలుసుకున్నామన్నారు.సిసీ రమణాదేవి ఉంటేనే మా పేద మహిళలకు న్యాయం జరుగుతుందని, కావున సిసీని తిరిగి మాకు పంపించాలని వేడుకున్నామన్నారు. గాంధీ వివో మహిళా సంఘాల సభ్యులు వెల్పుల లక్ష్మి ,వార్డ్ సభ్యురాలు బండ కవిత, గుర్రపు కవిత,గుర్రపు సమ్మక్క, గురుకుంట్ల స్రవంతి, మైదం సరోజన,సరిగొమ్ముల అంజలి,గుర్రపు వనిత, సిలివేరు సమ్మక్క, గుర్రపు పోషమ్మ, మైదం సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ప్రజాపక్షం/తరిగొప్పుల: ఇటీవల దుబాయిలో గుండెపోటుతో మృతిచెందిన మండలంలోని మాన్సింగ్ తండాకు చెందిన భూక్య శ్రీనివాస్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు. భూక్య శ్రీనివాస్ మృతదేహాన్ని దుబాయ్ ఎంబసీ అధికారులతో మాట్లాడి స్వగ్రామానికి చేరవేసేలా సహకరించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వారికి మనోధైర్యం నింపి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరి లింగం, శ్రీనివాస్‌రెడ్డి, జుంలాల్ నాయక్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిళ్ల శ్రీపాద రావు సేవలు చిరస్మరణీయం



ప్రజాపక్షం/హనుమకొండ: గ్రామీణ అభివృద్ధి, రైతుల సంక్షేమం, బలహీన వర్గాల పురోగతికి కృషి చేసిన దుద్దిళ్ల శ్రీపాద రావు సేవలు చిరస్మరణీయమని ఎన్పీడీసియల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి కొనియాడారు. హన్మకొండ, నక్కలగుట్టలోని సోమవారం ఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన దుద్దిళ్ల శ్రీపాద రావు 91వ జయంతి వేడుకలకు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి విచ్చేసి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డైరెక్టర్లు వి . మోహన్ రావు, టి.మధుసూదన్, సి. ప్రభాకర్ పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజా నాయకుడు దుద్దిళ్ల అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా , శ్రీపాదరావు ప్రజాసేవనే తన జీవిత లక్ష్యంగా ఎంచుకుని, ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేశారన్నారు. ఆయన రాజకీయ జీవితం నిబద్ధత, పారదర్శకత, ప్రజల పట్ల అపారమైన ప్రేమకు ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మోహన్ రావు,టి.మధుసూదన్ , సి. ప్రభాకర్, సీఈవో బోనాల కిషన్ , సి.ఈ లు, కె.రాజు చౌహాన్, అశోక్, అన్నపూర్ణ , సురేందర్ , మాధవ రావు , నాగ ప్రసాద్, కళాధర్ రెడ్డి, జయ రాజ్, శ్రీనివాస రావు పాల్గొన్నారు .

## ఘనంగా హోలీ సంబరాలు జరుపుకోవాలి: సునీత

ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలో నేడు (మంగళవారం) హోలీ పండుగను ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ హోలీ పండుగ సోదరభావం ఐక్యత ఆనందానికి ప్రతీక అని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరస్పర ప్రేమాభిమానాలతో శాంతియుత వాతావరణంలో హోలీ సంబరాలను నిర్వహించుకోవాలని కోరారు.ఈ హోలీ పండుగ గూడూరు గ్రామ ప్రజలందరీ జీవితాల్లో ఆనందం ఆరోగ్యం శుభఫలితాలు తీసుకురావాలని ఆమె ఆకాక్షిస్తూ గ్రా ప్రజలకు హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సిరెడ్డి

ప్రజాపక్షం/పాలకుర్తి: తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వారు పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, నియోజకవర్గంలో శాంతి, సమృద్ధి నెలకొని అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని వారు ప్రార్థించారు. దర్శనానంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు సమర్పించారు.

## మోడల్ స్కూల్ ప్రవేశానికి మార్చి 10 వరకు పొడిగింపు

ప్రజాపక్షం/కమలాపూర్: 2026–27 విద్యా సంవత్సరంకు గాను టిజి మోడల్ స్కూల్ కమలాపూర్ నందు 6వ తరగతి కొరకు తీసుకునే దరఖాస్తులను మార్చి 10 వరకు పొడిగించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్, డాక్టర్ జి. అనిత పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యనందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఆదర్శ పాఠశాలలోనే విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మోడల్ స్కూల్ లో అడ్మిషన్ కొరకు విద్యార్థులు తమ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, కులం, ఆదాయ్ పత్రాలతో దగ్గరలో ఉన్న మీ సేవలో గాని ఇతర ఇంటర్నెట్ కేంద్రాలలో గాని అప్లై చేసుకోగలరని తెలిపారు. వీటికి సంబంధించిన పరీక్షలు 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న ఉదయం 10 నుండి 12 గంటల వరకు 7 నుండి పదవ తరగతికి సంబంధించి మధ్యాహ్నం రెండు గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించబడునని, కావున విద్యార్థులందరూ మార్చి 10 లోగా దరఖాస్తు చేసుకోగలరని కోరారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాపక్షం/గణపురం: గణపురం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా వార్డు మెంబర్ లు పనిచేయాలని సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం గణపురం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి వార్డు మెంబర్లు సహకరించాలన్నారు. వార్డుల్లో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. వేసవికాలంలో ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

ప్రజాపక్షం/కాళేశ్వరం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం మహదేవపూర్ మండలంలోని మెట్ పల్లి, మద్దులపల్లి, పల్గుల, చంద్రుపల్లి, అన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా సర్పంచుల ఆధ్వర్యంలో దివంగత నేత స్వర్గీయ శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మెట్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ శ్రీపాదరావు చిత్రపటానికి స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి సంజీవ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించగా, మద్దులపల్లిలో సర్పంచ్ ఎల్పుల సరిత, సర్పంచ్ విజయలక్ష్మీ, బాపు, అన్నారంలో సర్పంచ్ నీర్ల ప్రభాకర్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలలో పాల్గొనండి

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ మహానగరంలో ప్రఖ్యాతిగాంచిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మార్చి 29న (ఆదివారం) ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజపాయ్ ని పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు.చారిత్రక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరంగల్ లో చదివి ప్రస్తుతం దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులందరూ ఈ మహోత్సవానికి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నేతలు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్ రావు, యం. ప్రకాశ్, యం. భిక్షపతి, శ్రీనివాసులు, మల్లారెడ్డి, సురేందర్, సాయిరాజ్, కృష్ణారావు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లకు శిక్షణా తరగతులు

ప్రజాపక్షం/వేలేరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇటీవలే గ్రామపంచాయితీ ఎన్నికలలో గెలుపొందిన వార్డు సభ్యులకు మార్చి 04 వ తేదీ నుండి 08 దవ తేదీ వరకు వేలేరు మండలకేంద్రంలోని రైతు వేదికలో శిక్షణా తరగతులు ఉంటాయని ఎంపిడిఓ లక్ష్మీ ప్రసన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఇటీవలే గ్రామపంచాయితీ ఎన్నికలలో వార్డు సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులకు పాలనా వ్యవహారంలో పాటించాల్సి పద్ధతులను ఏవిధంగా అనుసరించాలో వాటిపై మెలకువల గూర్చి శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతోందని ఈకార్యక్రమాన్ని మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు ఈసదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామపంచాయితీల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

## అనుమతులు లేకుండా ఇసుక అక్ర రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండలంలోని తిడుగు గ్రామ వాగులో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామారావు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సెయింట్‌మేరి స్కూల్లో టెన్త్ విద్యార్థులకు ఘన వీడ్కోలు

ప్రజాపక్షం/గోవిందరావుపేట: పసర గ్రామంలోని సెయింట్‌మేరి స్కూల్ లో హోలీ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం రంగుల కాంతులతో కళకళలాడింది. విద్యార్థులు ఉపాధ్యాయులు పరస్పరం రంగులు చల్లి హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. పండుగ ప్రాముఖ్యతను వివరించి స్నేహభావం ఐక్యతను పెంపొందించుకోవాలని పాఠశాల యాజమాన్యం సూచించింది విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి వేడుకలను మరింత ఉత్సాహంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.

## జనగామ అభివృద్ధే లక్ష్యం..ప్రజా సేవే ధ్యేయం



ప్రజాపక్షం/జనగామ: జనగామ అభివృద్ధియే మా లక్ష్యం..ప్రజా సేవే ధ్యేయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బిఆర్ఎస్ నుండి గెలుపొందిన కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో కలిసి నూతన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు. ప్రజా ప్రతినిధులను పరిచయం చేశారు. అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి విషయాలపై చర్చించారు. జనగామ మున్సిపాల్టీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్, వీధి దీపాలు వంటి మౌళిక సదుపాయాలు మెరుగు పర్చాలన్నారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. మున్సిపాల్టీని అందమైన, పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు. సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి లక్ష్యాలను సులభంగా సాధించవచ్చునన్నారు. మౌళిక వసతుల అభివృద్ధికి తానెప్పుడు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు.

## జాతీయ రహదారిపై ఒక వైపు వెలుగు.. ఇంకోవైపు చీకటి



ప్రజాపక్షం/రఘునాథపల్లి: రఘునాథపల్లి మండల కేంద్రంలోని హన్మకొండహైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 163)పై గత కొద్ది రోజులుగా జనగామ వైపు వెళ్లే సర్వీస్ రోడ్డుకు ఒక వైపు హైమాస్ లైట్లు వెలగకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. నేషనల్ హైవే అధికారులు జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన హై మాస్ లైట్లు ఒకవైపు వెలుగుతూ...ఇంకోవైపు వెలుగకపోవడంతో జనగామ వైపు వెళ్లే ప్రయాణికులు చీకట్లోనే ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇదిలా ఉంటే హైమాస్ లైట్‌ల వెలుతురు ఉన్నప్పుడే ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భాలు ఇక్కడ అనేకం ఉన్నాయి. కానీ ఇపుడు పూర్తిగా హైమాస్ లైట్లు వెలగకపోవడంతో ఇటువైపు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలోజాతీయ రహదారిపై చీకట్లు కమ్మిన అటు అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ ఏర్పాటుచేసిన వీధి దీపాలు అక్కడక్కడ ఉన్న అవి అంతంత మాత్రమే వెలుతురు ఇస్తున్నాయి.ఇప్పటికైనా ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖ అధికారులు గాని, ప్రజాప్రతినిధులు గాని స్పందించి చీకటిగా ఉన్న సర్వీస్ రోడ్డుపై హైమాస్ లైట్లు వెలిగేలా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ర్యాంకులు సాధించాలి



ప్రజాపక్షం/గణపురం: పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, అప్పయ్యపల్లి సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం లోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ అధ్యక్షతన 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పరీక్ష సామాగ్రి అందించారు. వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సందర్భంగా విద్యార్థులు ఒక గోల్ తో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.గత ఐదు సంవత్సరాలుగా ప్యాడ్ లు అందిస్తున్న మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ను ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిక్క సంపత్, ఉప సర్పంచ్ ఒరుగంటి కృష్ణ, అంబేద్కర్ సంఘ వ్యవస్థాపక సభ్యులు కట్ల శంకరయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆరుముళ్ళ, ఎల్లస్వామి, దూడపాక దుర్గయ్య, దూడపాక శ్రీనివాస్, సిలువేరు ఉదయాకర్, ఉపాధ్యాయులు సరిత, రమేష్, రాంబాబు, రమేష్, సంఘ నాయకులు కొంపెల్లి సాంబయ్య, పెండెలా తిరుపతి, శివ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండల కేంద్రంలో సోమవారం చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సేవెల్లి సంపత్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాజయ్య, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని, వారి కుటుంబం సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దేవుని కోరారు. రాబోయే రోజుల్లో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి, ఎమ్మెల్యే రాజయ్య నే అని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, కేమిడి యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి, వెంకటేష్, ఎడ్ల రాజు, ఉప సర్పంచ్ గట్ట గల్లపెద్ద రాజయ్య, మాజీ మండల అధ్యక్షులు, ఏదునూరి వీరయ్య, మాజీ వైస్ ఎంపీపీ, చౌదరపల్లి శేఖర్ కుమార్, మాజీ డైరెక్టర్, భాగ్యలక్ష్మి, గండి యాదగిరి, యూత్ మండల అధ్యక్షులు, గట్ట గల్ల శ్రీహరి, బెజ్జం అశోక్, లింగాల వెంకటేష్, కే మెడీ ఉప్పలయ్య, ఎడ్ల తిరుపతి, ఎండి.జానీ, వార్డు మెంబర్, బందు సత్తయ్య, ఎండి స్ హబీబ్, లక్ష్మీనారాయణ, గూటం రవి, జాగిల్లపురం అబ్బయ్య, టంగుటూరి నర్సయ్య, మబ్బు కరుణాకర్, బోయిని శ్రీనివాస్, బాల్య సత్యనారాయణ బాల్నే సత్యనారాయణ, మాజీ డైరెక్టర్, దండిగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చంద్రగ్రహణం

ప్రజాపక్షం/లింగాలఘణపురం: 3వ తేదీన మంగళవారం, చంద్రగ్రహణం ఉన్న సందర్భంగా, మండలంలోని జీడికల్ గ్రామంలోని గల శ్రీ వీరాచల జీడికంటి రామచంద్ర స్వామి దేవాలయం, ఉదయం 8 గంటల నుండి, దేవాలయం మూసివేసి, 4వ తేదీన, బుధవారం రోజున, ఉదయం, సంప్రోక్షణ చేసి, అనంతరం ఉదయం 9:30 కు దేవాలయం తెరవబడును, దేవాలయ ఈవో, వంశీ తెలిపారు.

## గాదె ఇన్నారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండలంలోని సాగరం గ్రామంలో మా ఇల్లు ఆశ్రమం వ్యవస్థాపకులు గాదె ఇన్నారెడ్డి తండ్రి గాదె సోలమాన్ రెడ్డి మృతిచెందగా మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాదె ఇన్నారెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట స్థానిక సర్పంచ్‌లు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## శ్రీఅరబిందో పాఠశాలలో ఘనంగా 47వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/జనగామ టౌన్: జనగామ పట్టణంలోని శ్రీఅరబిందో పాఠశాలలో 47వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, దేశభక్తి గీతాలు, నాటికలు ప్రదర్శించడంతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం జరిగింది. ముఖ్యంగా వందేమాతరం థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమాలు సభలో దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్య, క్రీడలు, ఇతర రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## ఆటోలో మరిచిన నగదు, గంటల్లోనే అందజేసిన పోలీసులు

ప్రజాపక్షం/జనగామ టౌన్: ఆటోలో మరిచిపోయిన నగదు, బంగారం, సెల్‌ఫోన్‌ను పోలీసులు గంటల్లోనే గుర్తించి బాధిత మహిళకు అందజేశారు. చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన వానరాసి స్పందన ఎలక్ట్రిక్ ఆటోలో ప్రయాణించింది. బతుకమ్మ కుంట వద్ద దిగిన అనంతరం హ్యాండ్‌బ్యాగ్ మరిచిపోయినట్లు గుర్తించింది. బ్యాగ్‌లో రూ.5వేల నగదు, రూ.50వేల ఒప్పో సెల్ ఫోన్, పావులెత్తు బంగారం కమ్మలు ఉన్నాయి. బాధితురాలు కంట్రోల్ రూమ్ వద్ద ఫిర్యాదు చేసింది. సీఐ సత్యనారాయణ రెడ్డి ఆదేశాలతో క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లొకేషన్ ఆధారంగా ఆటోను గుర్తించి బ్యాగ్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపింది.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా యాకన్న

ప్రజాపక్షం/పాలకుర్తి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా యాకన్నను నియమిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బాసబోయిన రవీందర్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యాకన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రజల, ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చేటకు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కొరకు ఆత్మగౌరవం సంక్షేమం కొరకు కృషి చేస్తానని తెలిపారు.

## సమయపాలన పాటించని ఎంపీడీవో సిబ్బంది

ప్రజాపక్షం/కన్నాయిగూడెం : మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని మండల వాసులు వాపోతున్నారు. సోమవారం ఉదయం 11:30 గంటలు కావస్తున్న ఎంపీడీవో కార్యాలయం తలుపులు తీయడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు ఆసరా పింఛన్, తదితర దరఖాస్తుదారులు మండల కార్యాలయాన్ని తగిన సమయంలో ఓపెన్ చేయకపోవడంతో ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పట్టణ అభివృద్ధికి కృషి

ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్ శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని 17వ వారు, 9వ వార్డుల్లో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మా ధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్ తో కలిసి సోమవారం నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా పర్యటించారు. అనంతర ం ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భం గా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ వార్డుల్లో పర్యటిస్తున్నప్పుడు ప్రజల వారి సమస్యలను వివరిస్తున్నారని, ఆ సమస్యలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. వార్డుల్లో అవసరమైన సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అర్హులందరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందించే పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు కాట శ్రీనివాస్, కావ్య, వాటర్ సప్లై కొల్లూరి రంజిత్, వార్డు జవాన్ మాదాసి భరత్, మాజీ కౌన్సిలరు సాంబయ్య, మాజీ ఎంపిటిసి బాబురావు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, 9వ వార్డు అధ్యక్షులురమేష్, కాంగ్రెస్ నాయకులు వీరస్వామి, మేరుగు కిరణ్, ఆకుల శ్రీను, వీన్, శివ, వెంకటేశ్వర్లు, సల్మాన్, సాయి, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు..



## పిల్లలకు పౌష్టిక ఆహారం



ప్రజాపక్షం/రాయపర్తి : పిల్లలకు ప్రతి రోజు పౌష్టికాహారం అందించాలని సర్పంచ్ గుజే సుధాకర్ తెలిపారు. మండలంలోని కేశపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి మహిళలకు పా లు, గుడ్లు, బాలమృతం అందజేశారు. ఈ సందర్భ ంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, తల్లులు పౌష్టికాహారం తీసుకోవడం వ లన తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అ న్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడి కేంద్రానికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు దర్వందుల భాస్కర్, అంగన్‌వాడీ టీచర్ గాజుల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘ సమావేశం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : తెలంగాణ ఉద్యమకారుల సమావేశం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సమావేశం తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి ర వి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉ ద్దేశించి పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులకు 250 గజా ల స్థలం ఇవ్వాలని, ప్రతి నెల ఫింఛన్, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్ర భుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నూతన కమిటీ చైర్మన్‌గా డాక్టర్ చిర్ర రాజు గౌడ్, కో చైర్మన్‌గా తోట హరీష్‌ను ఏకగ్రీవంగా ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులు గా ఎండల ప్రదీప్( టియూకన్వీనర్‌గా ఎండి రహీం , కన్వీనర్‌గా ఎండి రహీమ్‌ను ఏకగ్రీవంగా పెడమర్తి రవి ప్రకటించారు. అదేవిధం గా కార్మిక సంఘం, మహిళా సంఘం, గో బ్యాక్ మార్వాడి సంఘం, రాష్ట్ర కమిటీలను ప్రకటించారు.

## కులం పేరుతో దూషణ

ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్‌ను ఆమె భర్తను కులం పేరుతో దూషిస్తూ అసభ్యంగా తిట్టిన ఘటనపై నెక్కొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని నెక్కొండ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఎం మహేందర్ తెలిపారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన పాముల రాజేష్ తండ్రి కృష్ణమూర్తి అనే వ్యక్తి సర్పంచ్‌ను ఆమె భర్తను కుల వివక్షతో అవమానించినట్లు ఫిర్యాదు అందడంతో అతనిపై షెడ్యూల్ క్యాస్ట్స్, షెడ్యూల్ ట్రైబ్స్ ప్రివెన్షన్ అట్రాసిటీ యాక్ట్ 1989 ప్రకా రం ఎస్‌సి, ఎస్‌సి అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలపై కులవివక్ష, దూషణలు చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని ఎస్ఐ మహేందర్ హెచ్చరించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఆయన వెల్లడించారు.

## గర్భిణీ, బాలింతలకు పండ్లు, ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని నర్సంపేట4 అంగన్వాడి కేంద్రంలో గర్భిణి, బాలింత స్త్రీలకు స్థానిక కౌన్సిలర్స్ ఎలకంటి విజయ్ కుమార్, రామోజు రోజా రాణి, ఐసిడిఎస్ నర్సంపేట ప్రాజెక్టు సిడిపిఒ మధురిమ గారి చేతుల మీదుగా అడ్డగట్ల బిక్షపతి భాగ్య దంపతులు పండ్లు మరియు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం స్థానిక కౌన్సిలర్స్ ఎలకంటి విజయ్ కుమార్, శ్రీ రామోజు రోజా రాణిలను, స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి, సిడిపివో మధురిమ , సూపర్‌వైజర్ రమలను, అడ్డగట్ల బిక్షపతి భాగ్య దంపతులు, సం తోష్ కుమార్, రాగశ్రీ దంపతులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎలకంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ త ల్లుల ఆరోగ్య అవసరాల కోసం అడ్డగట్ల బిక్షపతి కుటుం బం ఒక గొప్ప కార్యక్రమాన్ని తీసుకున్నారని వారి కు టుంబాన్ని అభినందించారు. వేసవికాలంలో పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలని తల్లిదండ్రులకు సూచన చే శారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, స్థానిక అంగన్వాడీ టీచర్స్ నల్ల భారతి, ఎం డి గౌసియా, ఆయా సునీత, గర్భిణీ బాలింత స్త్రీలు బూస మౌనిక, గడ్డం నవనీత, తాళ్లపల్లి లావణ్య, శ్వేత, పుట్టపాక శ్రావణి, సిద్రా ముజాహిద్, ప్రియాంక,ఆయేషా ఈరం, ఆఫీజ, బల్ల అనూష, జాటోతు మౌనిక, బత్తుల రేణుక, బానోతు మానస, పెనుపర్ల హెబ్సిబా, సమ్రీన్, పూజారి దివ్య, అన్నపురెడ్డి హారిక తల్లులు పాల్గొన్నారు.

## వెంకటాపురం 9వ వార్డు మెంబర్ కాంగ్రెస్‌లో చేరిక



ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన 9వ వార్డు సభ్యుడు భూక్య బుజ్జి బిచ్చ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో తాము కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని భూక్య బుజ్జి బిచ్చనాయక్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కేవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, వెంకటాపురం సర్పంచ్ కవిత అఖిల్, మాజీ సర్పంచ్‌లు వంగాల బాబు, హటియ నాయక్, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో మరింత బలపడేలా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

## జిడబ్ల్యూఎంసిలో ప్రజావాణి కార్యక్రమం



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : ప్రజావాణి కార్యక్రమ నిర్వహణలో భాగంగా జిడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజవాణి(గ్రీవెన్స్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాలకు చెందిన ఉ న్నతాధికారులు నగర ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెం దిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా టౌ న్ ప్లానింగ్ 35, ఇంజనీరింగ్ 18, రెవెన్యూ 08, హెల్త్, శానిటేషన్ 09, నీటి సరఫరా 02, మొ త్తం 72 వినతులు వచ్చాయి. డిఎఫ్ఒ శంకర్‌లింగం, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టిఒ రామకృష్ణ, ఎంహెచ్ఒ డాక్టర్ రాజేష్, హెచ్ఒ లక్ష్మారెడ్డి, ఎసిపిలు, ఇఇలు పాల్గొన్నారు.

## దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

ప్రజాపక్షం/వరంగల్ : మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేశ్, జడ్పిసిఇఒ రామ్ రెడ్డి, ఆర్‌డిఒలు ఉమారాణి, సుమ, వివిధ శాఖల అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తిగా ఆయన గుర్తుండిపోతారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించిన ప్రజానాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. యువత ఆయన ఆలోచనలు, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దుద్దిళ్ల శ్రీపాదరావు మంథని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించి పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారని, మంథని ప్రాంత అభివృద్ధి, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ప్రజల్లో చిరస్మరణీయంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం




ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : వరంగల్ నగరంలోని శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరిగాయని సోమవారం అన్నదానం శ్రీవారి ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు గందె గోవింద రాజులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించి సేవా సమితికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుముదవెల్లి సత్యనారాయణ రావు, కోశాధికారి రవ్వ కృష్ణ మూర్తి, సభ్యులు గందె నవీన్, అశోక్, నూక సందీప్, కృష్ణమూర్తి, సురేష్, పెద్ద పున్నారావు, రి కిరణ్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, ఉప్పల మల్లికార్జున్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నంబర్ల భూ సమస్యలపై తహసీల్దారుకు వినతి



ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ మండల పరిధిలోని గొట్లకొండ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 59, 64, 75లలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామ ప్రజా ప్రతినిధులు తహసీల్దారును కలిశారు. గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న భూ వివాదాల కారణంగా పలువురు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గొట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్, ఉప సర్పంచ్ బానోత్ నవీన్‌తో పాటు వార్డు సభ్యులు భూక్య రవి, నేతావత్ జగన్, సరోజన, రంగమ్మ కలిసి నెక్కొండ మండల తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. సమస్యలను సమగ్రంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు. తహసీల్దారు సమస్యను పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## గుండె పోటుతో వ్యక్తి మృతి

ప్రజాపక్షం/రాయపర్తి : గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గణేష్ కుంట తండా గ్రామానికి చెందిన మునావత్ చత్రు నాయక్(50) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బ తండాలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. చత్రు నాయక్ మృతితో తండాలో విషాదచాయలు అలుముకున్నాయి.

# రాజుపేటలో నాగులమ్మ మహా జాతర

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలోని రాజుపేట శివారులో వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో శ్రీ నాగులమ్మ మహా జాతర ఐదు రోజుల పాటు గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించనున్నారు అని ఆలయ పూజారి బాడిశా రామకృష్ణ స్వామి జి తెలిపారు. ప్రతి రెండేళ్ల కోసారి పాల్గుణ శుద్ధ పౌర్ణమి వారంలో జాతర నిర్వహించడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుంది పూజ కార్యక్రమ వివరాలను నాగులమ్మ మహా జాతర ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ తెలియజేసారు. మార్చ్ 3న మండె మెలుగుట కార్యక్రమంతో జాతర ప్రారంభమై 4న బుధవారం శ్రీ నాగులమ్మ అమ్మవారిని గండోర్రె గుట్ట వద్ద ఆదివాసీ పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు అదే సమయంలో యెర్రెట్టల గుట్ట వద్ద సడాలమ్మకు పూజలు చేసి నాగులమ్మ సడాలమ్మ అమ్మవార్లను రమణక్క పేట దగ్గర వున్న గోదావరి నది వద్ద పుణ్య స్నానాలు చేపించి నాగులమ్మ ఆలయం వద్దకు తీసుకు వచ్చి ప్రతిష్టిస్తారు 5న నిండు జాతర జరుగుతుంది అందులో భాగంగా సాయంత్రం 3 గంటలకు రాజుపేట సెంటర్ నందు పాలమాకు వొర్రె నుండి తీసుకువచ్చిన కంక వనం (వనదేవత) కు శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు రాత్రి 12:05 నిమిషాలకు శ్రీ నాగులమ్మ అమ్మవారికి పగిడిద్ద రాజులకు కళ్యాణాన్ని యాశాస్త్రక్తం గా గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తారు. జాతర లో ముఖ్య ఘట్టం అగ్నిగుండాల కార్యక్రమం తెల్ల వారు జామున 3 గంటల సమయంలో నాగులమ్మ తల్లి ఉపాసకులు బాడిశ రామకృష్ణ స్వామి లోక కళ్యాణం కోసం అగ్ని గుండాలలో నడవడం జరుగుతుంది. 6న అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుట జరుగుతుందని మార్చి 7న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయడం జాతర ముగుస్తుందనీ శ్రీ నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిష రామకృష్ణ తెలిపారు.




# ఆరోగ్య రక్షణకు యాక్షన్ ప్లాన్



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ప్రతి ఒక్కరూ ఆరోగ్య రక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం ఆర్‌బిఎస్ కే వైద్యాధికారులకు, డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ, మార్చి 4 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 6నుంచి 18 సంవత్సరాల పిల్లలందరికీ స్క్రీనింగ్ న్యూట్రిషన్, రక్తహీనత, పరిశుభ్రత, మానసిక రుగ్మతలను, గుర్తించడం యోగ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ దేవేందర్, ప్రోగ్రాం ఆఫీసర్, ఉమాదేవి, పమోద్, సందీప్ పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని విజయం దిశగా కష్టపడాలి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని విజయం దిశగా కష్టపడాలని గుడ్ మార్నింగ్ కరస్పాండెంట్ ఎంఎం శశి అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని గుడ్ మార్నింగ్ పాఠశాలలో పూర్వ విద్యార్థిసాయి గిరిధర్ సిఏ చార్టర్డ్ అకౌంటెంట్ సాధించిన సందర్భంగా విద్యార్థిని ఘనంగా సొన్మనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిధర్ విజయానికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులు చదువులపై శ్రద్ధ చూపించి లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ తండ్రి కేసర్ సింగ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశరాజుపల్లిని ఇందిరమ్మ పల్లెగా మార్చిన ప్రణవ్ బాబు



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామాన్ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రకటించి గ్రామంలో 160 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించగా దాదాపు ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పూర్తయి, గ్రామ రూపు రేఖలే మారిపోయాయని, పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, దేశరాజుపల్లి గ్రామం ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ప్రణవ్ బాబు చొరవతో ఇందిరమ్మ పల్లి గా మారిపోయిందని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీరాణి తెలిపారు. గ్రామ సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమార్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమం జరిగింది. గ్రామ ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మన ఇంచార్జ్ ప్రణవ్ బాబు కి రుణపడి ఉండాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లం రాజిరెడ్డి, పోడేటి బిక్షపతి, సముద్రాల రమేష్, పోతనబోయిన రాజ్ కుమార్, ఇజ్జిగిరి దేవేందర్, ధనాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతం కాషాయ రంగుతో కనువిందు

**ప్రజాపక్షం/గూడూరు:** హోలీ అనగానే గుర్తుకోచ్చేది మోదుగు పువ్వు తోమ్మిది రోజులు గ్రామాల్లో యువత ఇంటింటికి తిరిగి జాజీరి అడి పదో రోజు హోలీలో మోదుగు పువ్వు కోసం అడవి అంత గాలించి తెచ్చి దానిని కాగబెట్టి దానిలో నుండి వచ్చే కలర్ ని హోలీ రోజు ఒకరి కొకరు అత్మీయంగా పోసుకుంటూ హోలీ వేడుకలు చేసేవారు. కానీ యువత రోజుకు నూతన పద్దతులలో హోలీ పండుగను జరుపుకోవడం ప్రారంభించిన మొదలుకోని నేటి యువత మోదుగు పువ్వు అంటేనే తెలియని వారు ఉన్నారు. అయితే ప్రకృతి వర ప్రసాదం అయిన అడవి ప్రాంతం మోదుగ పూలతో కళకలలాడుతుండేది దీనికీ భిన్నంగా అడవి వేసవి కాలంటో వృక్షాలు ఆకులు రాలిపోతాయి.కాగా ఎండాకాలంలో అడవిలో దాదాపు 90 శాతం చెట్లు ఆకు రాల్చే కాలం కాబట్టి చెట్ల ఆకులను రాలిపోవడంతో మోదుగు చెట్టుకు మాత్రం పువ్వు వికసిస్తూ అందంగా ఉంటుంది. పూర్వకాలంలో కాషాయ పౌర్ణమి రోజు అడవి ప్రాంతాలలో రంగులు తయారు చేసి రంగులను హోలీ పండగా రోజు రకరకాలు రసాయనాలతో



తయారు చేసిన రంగులతో వాడుతున్నారు. ఈపరిశ్రమ రంగులు వాడడం వల్ల చర్మంలోనికి ప్రవేశంచి హానిచేయడం ప్రకృతిలో వాతావరణ కాలుష్యం నీటి కాలుష్యం భూ కాలుష్యం ఏర్పడుతుంది.ఈ మోదుగు పూవ్వులు శివుని అత్యంత ప్రీతీ మహాశివరాత్రి రోజున పూజించడానికీ మోదుగు ఆకులతో భోజనం చేయుట తయారీకీ వీటీనీ వినియోగిస్తారు. ఈక్రమంలో పూల ప్రాధాన్యత తగ్గుతుంది. ఈ మోదుగు పువ్వులు జనవరి నుంచి మార్చి నేల మొత్తం వరకు అడవి ప్రాంతం అంత కాషాయ రంగులతో కనువిందు చేస్తుంది.

# కాళేశ్వరంలో శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీపాదరావు జయంతి వేడుకల్లో భాగంగా వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాలలో గ్రామ కూడలిలోని శ్రీపాద రావు విగ్రహానికి స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి గజ మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్,వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు

కాళేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వర్గీయ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాధరణ కలిగిన స్వర్గీయ శ్రీపాదరావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, శాసనసభ గౌరవాన్ని కాపాడిన ఆదర్శ నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన ఆశయాలు, సిద్ధాంతాల స్ఫూర్తిగా నిలిచి సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని ఆకాంక్షించారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు శ్రీపాదరావు మన ప్రాంతవాసి కావడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/కాటారం:** మాజీశాసనసభా స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండలకేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేసారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీపాదరావు చేసిన సేవా దృక్పథం,శాసనసభా స్పీకర్‌గా నిర్వహించిన బాధ్యతలు,ప్రజా సమస్యలు పరిశ్కరించడంలో చూపిన నిబద్ధతను నాయకులు కొనియాడారు.శ్రీపాదరావు జీవితం యువతకు ఆదర్శమని ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పంతకాని తిరుమల సమ్మయ్య,మంథని డివిజన్ అధ్యక్షుడు చీమల సందీప్,యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షుడుచిట్టూరి మహేష్,మహిళా మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి,సీనియర్ మాజీ జడ్పిటిసి అంగోత్ సుగుణ,కాంగ్రేస్ నాయకుడు గంట దేవదాస్,కడారి విక్రమ్, అశోక్,నాయకులు పాల్గొన్నారు.

## కాటారంలో

**ప్రజాపక్షం/కాటారం:** శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయమని ఒడిపిలవంచ ఉపసర్పంచ్ ఇసునం మహేందర్ అన్నారు.సోమవారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేగుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.అనంతరం పాఠవాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చచేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీపాదదరరావు ,సమిఇ అ్యక్షునిగా బ్యాంక్ చైర్మెగా సేవలందించి 1983లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారని అనక్కడి నుండా సాగిన ఆయన ప్రస్థానం మంథని నియోజకవర్గ ప్రజలకు సేవలందించడమే లక్ష్యంగా పనిచేసారని అన్నారు.అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజల్లో చిరస్మరణీయునిగా నిలిచారని కొనియాడారు.ఆయన మరణాంతరం తనయుడు శ్రీధర్ బాబు మంథని ప్రజలకు ఎనలేని సేవలందిస్తూ ఐదు సార్లు విజయం సాధించారని అన్నారు.ప్రజల సేవే లక్ష్యంగా పనిచేస్తునానరని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేడ పోచయ్య,నరువేఇ గోపన్న,మూల మహిపాల్ రెడ్డి,కొత్త మూర్తి,కొలుగూరి స్వామి,వావిళ్ల శ్రీను తితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్‌లో

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని శ్రీపాద కూడలి వద్ద కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం మాజీ శాసన సభాపతి దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపాదరావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.శాసన సభా స్పీకర్‌గా ఆయన ప్రవర్తించిన నిష్పక్షపాతం, సభను నడిపించిన తీరు ఆదర్శప్రాయమని కొనియాడారు.

**వార్డు సభ్యులు పోటు శైలజ వంశి ఆధ్వర్యంలో అన్నదానం**

మాజీ శాసన సభాపతి శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని మండలకేంద్రంలోని 13 వార్డు సభ్యురాలు పోటు శైలజ వంశీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కోట రాజబాబు, సర్పంచ్ హసీనా బానో,ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,మాజీ జడ్పిటిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్‌చల్ల తిరుపతి రెడ్డి,మాజి ఎంపిపి రాణీ బాయి రామారావు, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదాకర్,సీనియర్ నాయకులు వామన్ రావు, పాల్గొన్నారు.

## ములుగులో

**ప్రజాపక్షం/ములుగు:** స్వర్గీయ డి శ్రీపాదరావు చేసిన ప్రజాసేవ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో స్వర్గీయ డి శ్రీపాదరావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు. ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావంత, ప్రజాసేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్‌డిఓ వెంకటేష్, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, ములుగు తహసీల్దారు విజయభాస్కర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్‌బాబు, మంజుల, శివకుమార్, కలెక్టరేట్ పరిధిలోని కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### ఎంఇఒ బుచ్యానాయక్



**ప్రజాపక్షం/శివ్వంపేట :** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎంఇఒ బుచ్యానాయక్ అన్నారు. సోమవారం చిన్నగొట్టిముక్కలలోని జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ ఫ్రీ స్కూల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి బాలుర వసతి గృహం పరిశీలన



**ప్రజాపక్షం /కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిధిలోని తొగర్‌పల్లి, బిసి బాలుర వసతి గృహాన్ని కొండాపూర్ తహసీల్దార్ అశోక్ సంబంధిత అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. హాస్టల్ రికార్డులు, విద్యార్థుల హాజరు వివరాలు భోజన వసతులు ,మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అవసరమైన సూచనలు చేశారు. హాస్టల్ నిర్వహణ సక్రంగా కొనసాగాలని అధికారులకు సూచించారు.

## ప్రశాంతంగా ఐదవ రోజు ఇంటర్ పరీక్షలు

**ప్రజాపక్షం /మెదక్ :** ప్రశాంతంగా ఐదవ రోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బోటనీ 1, పొలిటికల్ సైన్స్ 1,మ్యాథ్స్ 1ఏ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. మొదటి సంవత్సరం పరీక్షలలో జనరల్ విభాగంలో 6,706 మంది విద్యార్థులకుగాను 6,401 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 612 మందికి గాను 592 మంది విద్యార్థులు పరీక్షకు హాజయ్యారు. జిల్లాలో ఐదవ రోజు 95.55 శాతం హాజరు నమోదైంది. ఈ సంవత్సరం ఐదు నిమిషాలు నిబంధన అమలులో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ప్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించారు.

# వయోవృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** శిశు సంరక్షణకు ప్రాధాన్యం,.. వయోవృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం మహిళా ప్రాంగణంలోని శిశు గృహం ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను కలెక్టర్ సందర్శించారు. జిల్లాలో చిన్నారుల సంరక్షణ దత్తత ప్రక్రియ వేగవంతం చేయడం , వయోవృద్ధుల సంక్షేమ సేవలను మరింత మెరుగుపరచడం లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం పోషకాహారం, సేవలపై ఆరా తీసి వృద్ధులకు అందుతున్న సదుపాయాలను ప్రత్యేక్షంగా తెలుసుకున్నారు. శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న ఏడుగురు చిన్నారుల ఆరోగ్య పరిస్థితి వారికి అందిస్తున్న పోషకాహారం, వైద్య సేవలు తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల దత్తత ప్రక్రియపై విచారణ చేయగా దత్తత ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా సంక్షేమాధికారి తెలిపారు. శిశు గృహం ద్వారా చిన్నారులకు మంచి ఆరోగ్య సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. చిన్నారుల అవసరాలకు సంబందించిన ఏవైనా అంశాలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం అక్కడే నిర్వహిస్తున్న వయోవృద్దుల డేకేర్ (ప్రణామ్) సెంబర్‌ను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా వయోవృద్దులకు అందుతున్న సేవలపై అక్కడున్న వృద్ధులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్దుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వారు ఆహ్లాదకరంగా సమయం గడపడానికి కేర్ ప్రణామ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు వృద్దుల ఈ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెంటర్‌ను సందర్శించే వయోవృద్దులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. అదే విధంగా డే కేర్ సెంటర్‌లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని మరింత మెరుగైన సేవలు అందిచాలని పిజియోథెరపి సామగ్రి అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి డిసిపి రత్నం మేనేజర్ మొగులయ్య, సఖి సిఎ కల్పన డే కేర్ సిబ్బంది దీప, జయశ్రీ , రెడ్ క్రాస్ సోసైటీ ప్రతినిధి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మండల కేంద్రమైన మనోహరాబాద్ లోని ఆమాని కాటేజ్ లో శ్రీ రాజరాజేశ్వరి హై స్కూల్ 2008–2009 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 18 సంవత్సరాల తర్వాత ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 18 ఏళ్ల విరామం తర్వాత ఒకే వేదికపై కలిసిన స్నేహితుల హృదయాలు ఆనందంతో ఉప్పొంగాయి. ఒకప్పుడు ఒకే తరగతి గదిలో కలిసి చదివిన విద్యార్థులు,నేడు జీవితంలో వివిధ రంగాల్లో స్థిరపడినవారి స్నేహబంధం మాత్రం యథాతథంగా నిలిచింది.ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నాగభూషణం,హరిలాల్, నారాయణ, శ్రీనివాస్‌లను వేదికపైకి ఆహ్వానించి విద్యార్థులంతా పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.గురువులంతా కలిసి విద్యార్థులను ఆశీర్వదిస్తూ,తమ శిష్యుల విజయాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ మరింత ఉన్నత స్థాయికి చేరాలని కోరారు.ఉదయం నుండి సాయంత్రం వరకు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు శిరీష, దివ్య, మాన్విత, మాధవి, మమత, వాణిశ్రీ, దినేష్, పవన్, శ్రీశైలం, మిన్హాజ్, భాను, నాగరాజు, కృష్ణ కిశోర్, గణేష్, మహేష్, మౌనిక, ఎం.మౌనిక, బి.మౌనిక, కల్పన, సుష్మిత, కిశోర్, హరీష్ గౌడ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

### కలెక్టర్ ప్రతిమా సింగ్





**ప్రజాపక్షం/మెదక్ :** హోలీ పండుగను పురస్కరించుకుని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా ప్రజలకు హోలీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోలీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోలీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయ బద్ధంగా హోలీ నిర్వహించుకోవాలని హితవు పలికారు. పిల్లలు, పెద్దలు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పండుగ ను జరుపుకోవాలని సూచించారు. మెదక్ జిల్లా ప్రజలకు మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగ హోలీ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు ఆనందాన్ని నింపాలని ఐక్యతను పెంపొందించాలని ఆకాంక్షించారు. హోలీ పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

# తెల్లాపూర్‌లో కొత్త రైల్వే అండర్ బ్రిడ్జ్ రోడ్లు

### ఎంపి రఘునందన్‌రావు

**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు భేల్ ఎంఐజి సోసైటీ నుండి తెల్లాపూర్ , సాయిబాబా ఆలయం వైపు వెళ్లే మార్గంలో ఉన్న ప్రస్తుత ట్రాక్ అవసరాలు తీర్చలేకపోవడంతో రైల్వే అధికారులతో చర్చించి కొత్త ఆర్‌యుబిను అధికారికంగా మంజూరు చేయించినట్లు మెదక్ ఎంపి రఘునందన్‌రావు తెలిపారు. ఈ కొత్త ఆర్ యుబి నిర్మాణానికి అవసరమైన రోడ్డు విస్తరణ కోసం స్థానికులతో మాట్లాడి వారిని ఒప్పించినట్లు ఎంపి రఘునందన్ రావు పేర్కొన్నారు. తెల్లాపూర్ ఎంఐజి నుండి ఆర్ ఆర్ 7 ప్రాంతానికి ఎలాంటి రోడ్డు కనెక్టివిటీ లేనందున ఒక కొత్త రైల్వే ఫుట్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే జిఎంతో అధికారిక సమావేశం ఏర్పాటు చేసి చర్చించనున్నట్లు వెల్లడించారు. తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వరకు కొత్త రోడ్డు నిర్మాణంపై జిహెచ్ఎంసి భేల్ అధికారులతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. త్వరలోనే ఆ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయడానికి కృషి చేస్తామని ఎంపి రఘునందన్‌రావు స్పష్టం చేశారు.

## దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం : కలెక్టర్



**ప్రజాపక్షం/మెదక్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ అధికారి గంగాల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, జడ్పి సీఈఓ ఎల్లయ్య పాల్గొని, శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలను స్మరిస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అనంతపద్మనాభ స్వామి జాతర



**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల పరిధిలోని కొత్తపల్లి, యూసుఫ్ పేటలో గురువారం హోలీ పండుగ పురస్కరించుకొని అనంత పద్మనాభ స్వామి ఆలయం చుట్టూ జాతర బండ్లు ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. యూసుఫ్‌పేటలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ఇంటి సమీపంలో ఉన్న ఆలయం చుట్టూ జాతర బండ్లు ఊరేగింపు జరగగా మొదటి బండి పట్లోళ్ల వంశస్తు బండి తిరుగగా, యూసుఫ్‌పేట గ్రామ సర్పంచ్ అనిత నరేందర్ రెడ్డి సమక్షంలో జాతర నిర్వహించారు.. ఆరేపల్లి గ్రామస్తుల బండి డప్పు చప్పులతో యువకుల నృత్యాలతో ఊరేగింపు గా సర్పంచ్ రజిత రాజశేఖర్, శంకర్ రావు, ఎకోబా, శివాజీ, సంగారం, రామ్ చందర్, రాజు, తో పాటు గ్రామస్తుల సమక్షంలో జాతర బండి యూసుపేట చేరుకుంది. కొత్తపల్లిలో గుట్టపై వెలసిన అనంతపద్మనాభ స్వామి ఆలయనికి రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. సోమ వారం బండ్ల ఊరేగింపు జరగగా బుధవారం శ్రీ భూదేవి, శ్రీదేవి సహిత అనంతపద్మనాభ కళ్యాణం, గురువారం వెకువ జామునే రథోత్సవ కార్యక్రమం చేస్తామని సర్పంచ్ కుమ్మరి పద్మ జగన్, ఉప సర్పంచ్ రాము, గోపాల్ రావు, గడ్డం రాజు తో పాటు గ్రామస్తులు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం / సంగారెడ్డి :** ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలనే ఉద్ధేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే)కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా విని సమస్యలకు సంబందించిన అంశాలపై సంబందిత ఎస్‌హెచ్‌ఒలతో పోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకుని ప్రతి కేసును నిష్పక్షపాతంగ విచారణ జరిపి భాదితులకు పూర్తి న్యాయం చేయాలని ఆదేశించారు. జిల్లా ప్రజలనుద్దేశించి ఎస్‌పి మాట్లాడుతూ మీ సమస్యలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి భయాలు, ఒత్తిళ్లకు లోను కాకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైనా గ్రామ పంచాయితీ వార్డు సభ్యులకు ఈ నెల 2 నుండి 13 వరకు రెండు విడతల్లో నిర్వహించే శిక్షణ తరగతులను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు.మొదటి విడతగా బేగంపేట, బెజ్జంకి, బెజ్జంకి క్రాసింగ్, చీలాపూర్, చీలాపూర్‌పల్లి, దాచారం , దేవక్కపల్లి, గాగిల్లాపూర్, గూడెం, గుగ్గిళ్ల, గుండారం గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులకు గ్రామాభివృద్ధి, నిధుల వినియోగం,సంక్షేమ పథకాలు ,పంచాయితీ పరిపాన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో మంజుల, ఆయా గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

**ప్రజాపక్షం/రేగోడ్:** మెదక్ జిల్లా రేగోడ్ మండలం టి.లింగంపల్లి గ్రామంలో తెల్లవారు జామున నైకోటి పూలమ్మ తండ్రి దాసయ్య ఇంటిలో ఉదయము వాటర్ హీటర్ పెట్టడం వల్ల ప్రమాద శాతం మంటలు చెలరేగాయి ఇల్లు దగ్ధమైనట్లు తిలిపారు ప్రమాద శాతం నైకోటి పూలమ్మకు స్వల్ప గాయాలు అయ్యాయి అన్ని గిరిదవరి విజయ లక్ష్మి రములు అన్నారు సుమారు ఐదు లక్షల వరకు ఆస్తి నష్టం జారిగిందని అన్నారు ఉన్నతాధికారులు స్పందించి ఆర్థిక సాయం చేయాలని నైకోటి పూలమ్మ కోరారు

## పాఠశాలలో దాహార్తిని తీర్చిన పూర్వ విద్యార్థులు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** తాగు నీటితో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గమనించిన పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో తాగు నీటి వసతిని కల్పించి పేద విద్యార్థులకు బాసటగా నిలిచారు. మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 1995లో చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం పొయిల ఆంజనేయులు, జగన్,బాల్‌నర్సయ్య,వెంకటేష్, లాలయ్య, కృష్ణ, బ్రహ్మాచారి, తదితరులు తమ స్వంత డబ్బులతో ఫ్యూరిపై వాటర్ వసతి కల్పించారు. కాగా ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ దామోదర్, పూర్వ ఉపాధ్యాయులు రాజిరెడ్డి తాగు నీటి వసతిని కల్పించిన పూర్వ విద్యార్థులను అభినంధించారు.

## ఆయిల్ పామ్ క్షేత్రాన్ని సందర్శించిన రైతులు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని నార్మెట్ల గ్రామంలోని రైతు భాగ్యలక్ష్మి ఆయిల్ పామ్ క్షేత్రాన్ని సోమవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలానికి చెందిన రైతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భాగ్యశ్రీ ఆయిల్ ఫామ్ క్షేత్రంలో ఐదు సంవత్సరాల వయసుగా ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించారన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి సంతోష్, వ్యవసాయ విస్తరణ అధికారి మోహన్, ఆయిల్ ఫామ్ టెక్నికల్ పర్సన్ అజయ్, రైతులు పాల్గొన్నారు.

## మార్చి 4న హోలీ,19 న ఉగాది, 27 న శ్రీరామ నవమి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** తెలుగు ప్రజల నూతన సంవత్సరానికి మొదటి పండుగ ఉగాది పర్వదినాన్ని మార్చి 4న(నేడు ) హోలి, మార్చి 19 న తేదిన ఉగాది ,మార్చి 27 శ్రీరామ నవమి పర్వదిన పండుగలు నిర్వహించుకోవాలని పటాన్చెరు డివిజన్ పరిదిలోని పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. సోమవారం ఉదయం పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగల తేదీలు, ఏర్పాట్లపై పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ అధ్యక్షతన పుర ప్రముఖులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేద పండితుల సూచనలకు అనుగుణంగా పైన పేర్కొన్న తేదీలలో పట్టణ ప్రజలు భకి శ్రద్దలతో పండుగలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులందరు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటీసి జైపాల్‌రెడ్డి ,మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్ సపాన్ దేవ్, సిపిఐ రాష్ట్ర నాయకుడు వీర్ల ప్రకాష్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపిపి యాదగిరి, యదవ్ గూడెం మధుసూదన్‌రెడ్డి ఆయా కుల సంఘాల అధ్యక్షులు ,పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారంపై చర్యలేవి.. ప్రాణాలతో చెలగాటమా!

### దోసపల్లి సర్పంచ్ అమర సింహారెడ్డి



**ప్రజాపక్షం/రేగోడు :** రేగోడు మండల కేంద్రంలో ని దోసపల్లి గ్రామ శివారులో గత సంవత్సరాలుగా కోళ్ల ఫారం ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో మురికి కంపు భరించలేక వర్షాకాలంలో అయితే ఎక్కడ చూసినా ఈగలే ఉంటాయని గ్రామంలో ఎలాంటి ఫంక్షన్ చేసుకోవాలటే ఇబ్బందికరంగా ఉందని దీనివల్ల గ్రామంలో వాంతులు విరోచనాలు జరుగుతున్నాయని గురునాథ్ రెడ్డి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులకు దృష్టికి ఎన్ని సార్లు తీసుకువెళ్లన ఫలితం లేకపోయిందని అధికారులు చూసి చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. దోసపల్లి సర్పంచ్ అమర సింహారెడ్డి అన్నారు వర్షాకాలం వస్తే చాలు ఎక్కడ చూసిన ఈగలే మురికి కంపు వస్తుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేనందువలన అన్నారు ఇప్పటికైనా ఉన్న అధికారులు స్పందించి కోళ్ల ఫారం తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకోవాలి

### జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్



**ప్రజాఫక్షం / సంగారెడ్డి :** రంగుల హోలీ మీ జీవితాలలో వెలుగు నింపాని కోరుకుంటూ జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీపరితోష్ ఫంకజ్ తెలిపారు. హోలీ పండుగను సంప్రదాయ పద్దతుల్లో సహజ సిద్ధమైన రంగులను ఉపయోగిస్తూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడుపరాదని హెచ్చరించారు. వాహనాలపై ఇష్టం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు ,రంగు నీళ్లు చల్లడం వంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. బైకులపై కార్లలో గుంపులుగా తిరుగుతూ శాంతి భద్రతలు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. యువత వాహనాలు నడేపేటప్పుడు అతివేగం ర్యాష్ డ్రైవింగ్ ,ట్రిపిల్ రైడింగ్ చేయకూడదని సూచించారు. పండుగ సందర్భంగా ఏలాంటి శాంతి భద్రాత సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 నంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. హోలీ అనంతరం చెరువులు లోతట్లు ప్రాంతాలో స్నానాలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలలను తరచు గమనిస్తూ సరైన మార్గనిర్ధేశం చేయాలని ఏలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుమండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ రంగుహోలి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం ,ఐశ్వర్యం ,ఆరోగ్యం నింపాలని ఆకాంక్షిస్తు సంగారెడ్డి జిల్లా ప్రజలకు , పోలీసు సిబ్బందికి పోలీసు శాఖ తరపున హోలి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పుల్లూరు త్రికూటేశ్వరాలయంలో కోటితలంబ్రాల దీక్ష



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా పుల్లూరు గ్రామంలోని త్రికూటేశ్వరాలయంలో భద్రాచల శ్రీరాముల కల్యాణానికి అందించే గోటి తలంబ్రాలు కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తి రత్న జాతీయ అవార్డు గ్రహిత రామకోటి రామరాజు భద్రచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలు కలశాలలో నింపి రామనామ స్మరణతో చేసుకుంటూ పురవీధుల గుండా కాషాయ జెండాలు కలశాశాలతో భారీ ర్యాలీతో దేవాలయానికి చేరుకొని వడ్లను ఓలిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు.రామకోటి రామరాజు భక్తులచే 3 గంటల పాటు రామనామస్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు.భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందచేశారు. 4వసారి కల్యాణానికి 3 క్వింటళ్ల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి అందిస్తున్నట్లు రామకోటి రామరాజు తెలిపారు. తాము భద్రచలం వెళ్లలేకపోయిన తాము ఓలిచే తలంబ్రాలు భద్రచల కల్యాణానికి వెళ్లటం ఏన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ఇంతటి అదృష్టాన్ని కలుగజేసిన రామకోటి రామరాజు ఆలయ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు బాలకిషన్, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని 8వ వార్డులో సోమవారం గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మట్టి రోడ్లను సిసి రోడ్లుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. నేడు గ్రామంలోని 8వ వార్డులో 10 లక్షల రూపాయల ఉపాధిహామీ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించుకున్నామన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ విజయ్,ఉపసర్పంచ్ వాణి కిషన్,వార్డు మెంబర్ భారతమ్మ,నాయకులు జెపి యాదవ్,యువకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## గొల్లపల్లిలో మహిళా సమాఖ్య భవనాలకు శంకుస్థాపన



**ప్రజాపక్షం /కొండాపూర్ :** కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ ,ఉపసర్పంచ్ బంటు ప్రియాంక ,నర్సింలు వార్డు సభ్యుల ఆద్వర్యంలో మహిళా సమాఖ్య భవనాలకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, మాజీ సోసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,నర్సింహారెడ్డి హాజరై గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో భూమి పూజ చేసి గ్రామంలో రెండు భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య వార్డు సభ్యులు డ్వాక్రా మహిళలు అంగన్వాడీ టీచర్ అరుణ, గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బైపాస్ బాధితులను ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/రామాయంపేట :** మెదక్–ఎల్కతుర్తి జాతీయ రహదారి 765డిజిలో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు వినతిపత్రం అందజేశారు. కౌన్సిలర్ గజవాడ నాగరాజు ఆధ్వర్యంలో రైతులు మెదక్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని తమ గోడును కలెక్టర్‌కు విన్నవించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ బైపాస్ నిర్మాణంతో తాము నిరాశ్రయులవుతున్నామని ప్రభుత్వం తమకు మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారులు, ప్రజాప్రతినిధులు న్యాయం చేస్తామని చెప్పినప్పటికి పూర్తి స్థాయిలో పరిహారం ఇప్పించడంలో విఫలమయ్యారన్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

## ఉత్సవ ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉండొద్దు

**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రసిద్ధ నాచగిరి వార్షిక బ్రహ్మోత్సవాలను సమిష్టిగా శ్రమించి విజయవంతం చేయాలని దేవాదాయశాఖ కమిషనర్ హన్మంత రావు పేర్కొన్నారు. సోమవారం ఆలయ కార్యనిర్వహణ అధికారి రంగాచారి ఆధ్వర్యంలో వారికి ఉత్సవాల ఆహ్వాన పత్రిక, స్వామివారి జ్ఞాపిక, ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయ బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్నందున యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు కృష్ణమాచార్యులు, జగన్నాథచార్యులు, గోపాలకృష్ణ శర్మ, సహాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి



ప్రజాపక్షం/భూపాలపల్లి : ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ మంథని ప్రాంత అభివృద్ధి ప్రదాత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు 89వ జయంతి ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా జిల్లా కేంద్రం లోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్స్, చల్లూరి సమ్మయ్య, బౌతు శోభ రాజేష్, అరుణ్ రావు, స్వామి, సహదేవ్, రాజునాయక్, శారద, రాజేశ్వరి పద్మారెడ్డి, మేఘన శ్రీను, రాధ ఐలయ్య, అశోక్, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చైర్మన్ బౌతు రమేష్, కంచర్ల సదానందం, రజినీకాంత్, రాజేందర్, గురజాల రవి, ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన పల్లా



ప్రజాపక్షం/జనగామ : కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలనే డిమాండ్‌తో మార్చి 12 తలపెట్టిన ఛలో డిల్లీ వాల్ పోస్టర్‌ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. జనగామలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. కరెన్సీపై అంబేద్కర్ ఫోటో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. భారత దేశానికే కాకుండా ప్రపంచ మేధావిగా పేరున్న అంబేద్కర్ ఫోటో ఎందుకు పెట్టరో చెప్పాల్సిన బాధ్యత బిజెపిపై ఉందన్నారు. తెలంగాణలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించామని, సచివాలయానికి అంబేద్కర్ అని పేరు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్, సలహాదారులు మల్లిగారి రాజు, మచ్చ కుమార్, గద్దం రాజు, కొమ్ము రాజు, ఇరుగు సిద్దులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు యుడిఐడి సదరం క్యాంపుకు హాజరుకావాలి

ప్రజాపక్షం/జనగామ టౌన్ : జనగామ జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్తవారు, రెన్యువల్ వారు మీ సేవలో యూడిఐడీ వెబ్‌సైట్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నంబర్‌కు వచ్చిన మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వసంత కోరారు. ఈనెల 6వ తేదీ నుండి 30వ తేదీలలో జరిగే క్యాంపులలో పాల్గొనాలన్నారు. ఇతర వివరాలకు సెల్ నం. 98664 60830ను సంప్రదించాలన్నారు.

వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ తన కుటుంబ సభ్యులతో కలిసి రాహుల్ గాంధీని వికారాబాద్‌లోమర్యాదపూర్వకంగా కలిశారు. రాహుల్ గాంధీ వారితో ప్రత్యేకంగా ముచ్చటించి, పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని అడిగి తెలుసుకున్నారు.



# క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతుల ప్రదానం

### బహుమతులు అందజేసిన కంటారెడ్డి తిరుపతిరెడ్డి

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామ శివారులో గత కొన్ని రోజులుగా కంట రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేరుతో టికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేయడానికి టిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంట రెడ్డి తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన నిజాంపేట కల్వకుంట జట్లకు బహుమతుల తో పాటు నగదు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కంటారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ యువత ఆట కాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉండాలని కొనియాడారు. ఆటలో ఓటమి గెలవడం సహజమని ఓటమి గెలుపుకే నాది అని అన్ని రంగాల్లో యువత రాణించినప్పుడే ఉ న్నత శిఖరాల పెరుగుతార ని ఆయన గుర్తు చేశారు. యువత ప్పటిక ప్పుడు ఎదుగుతూ ఉండాలని దాంతోపాటు మానసికంగా కృంగిపోకుండా ప్రతి కనకరామాలలో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపా రు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి సోషల్ యాక్టివిటీ గా ఉండి గ్రామంలో పురాతన కట్టడాల తీసివేసి ఒక అద్భుతమైన చట్టాలను నిర్మాణం చేస్తున్నాడని తెలిపారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ పాయింట్ ను తిరుపతిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు శ్రీ రేణుకా మాత క ళ్యాణ మహోత్సవ నికి రావాలని పత్రికను ఆయనకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నిజాంపేట్ పట్టణ అధ్యక్షులు నాగరాజు, మాజీ ఎంపిటిసి బాల్రెడ్డి, మౌరం రాజు, సంఘ స్వామి, రంజిత్ గౌడ్, లచ్చపేట రాములు, శ్రీకాంత్ గౌడ్, రవి సెట్, రాజు నాయక్, నాయిని లక్ష్మణ్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



# సిసి కెమెరాలు ప్రారంభించిన సిపి రష్మీ పెరుమాళ్

ప్రజాపక్షం/గజ్వేల్ : సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని మీనాజీపేటలో సోమవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ సీసీ కెమెరాలు ప్రారంభించారు. స్నేహ ఫౌండేషన్ వారి సహకారంతో గ్రామంలోని ఎంట్రీ, ఏక్సిట్ ఏరియాల్లో 19 సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, సీసీ కెమెరాలతో గ్రామ భద్రత పెరుగుతుందని, నేర శోధనలో సీసీ కెమెరాల ఉపయోగపడతాయని అన్నారు. సిద్దిపేట జిల్లాలను క్రైమ్ ఫ్రీ గా మార్చడానికి సిద్దిపేట సురక్ష నేత్ర అనే ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కెమెరాల పనితీరును ఎల్లవేళలా పరిశీలించాలని వాటి నిర్వహణ చూసుకోవాలని పాలకవర్గానికి సూచించారు. ఏసీపీ నర్సింలు మాట్లాడుతూ నిఘా నేత్రాలు గ్రామంలో ఉంటే భద్రత ఎక్కువగా ఉంటుందని, దొంగతనాలు, దోపిడీలు జరగకుండా కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇటీవల మండలంలో జరిగిన హత్య కేసులో సీసీ కెమెరా ఫుటేజ్ ఎంతో కీలకం మారిందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్నేహ ఫౌండేషన్ చైర్మెన్ రాజేందర్ రెడ్డి, గజ్వేల్ సీఐ రవి రాజు, ఎస్సై కరుణాకర్ రెడ్డి, కీసరి వెంకటేష్, రాణి సహదేవ్ గౌడ్, పంచాయితీ సెక్రటరీ బాబు రావు పాల్గొన్నారు.




# గాయపడిన జింకను కాపాడిన గ్రామస్తులు



ప్రజాపక్షం/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో సోమవారం ఒక జింకపై వీధి కుక్కలు దాడి చేశాయి. అది గమనించిన గ్రామస్తులు కుక్కలను తరిమికొట్టి గాయపడిన జనుకను రక్షించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం జింకకు నీరు తాగించి, అటవీ శాఖ, పశు వైద్య అధికారులకు సమాచారం అం దించారు. విషయం తెలుసుకున్న అధికారులు ఘటన స్థలానికి చేరుకుని జింకను స్వాధీనం చేసుకుని చికిత్స నిమిత్తం పశు వైద్యశాలకు తరలించారు. సరైన సమయానికి జింకను కాపాడి అటవీశాఖకు సమాచారం అందించిన గ్రామస్తులను అధికారులు అభినందించారు.

# లక్ష్మీ నృసింహ ఆలయ నవహ్నిక బ్రహ్మోత్సవాలు



ప్రజాపక్షం/గజ్వేల్ : ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మి నృసింహ ఆలయ నవహ్నిక బ్రహ్మోత్సవాలు ఈనెల 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనుండగా, సోమవారం మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సిబ్బంది ఆహ్వాన పత్రిక అందజేశారు. అలాగే దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంత రావుకు ఆహ్వాన పత్రిక అందజేయగా, ఆలయ కార్య నిర్వహణ అధికారి రంగాచారి, ఆలయ వేద పండితులు గోపాల కృష్ణ శర్మ, కృష్ణమాచార్యులు, రిటైర్డ్ ప్రధాన అర్చకులు జగన్నాథ ఆచార్యులు, సహాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి స్వామివారి జ్ఞాపిక, ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు.

## పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ప్రజాపక్షం/హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం రోజున 48, 49 డివిజన్ల పరిధిలో సుమారు రూ.9.37 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.7.50 కోట్ల వ్యయంతో ఎన్‌ఐటీ నుంచి లోటస్ కాలనీ వరకు ఆర్‌అండ్ బి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ రహదారి రెండు వైపులా సెంటర్ లైటింగ్ వ్యవస్థతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 48వ డివిజన్‌లో రూ.50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ.1.37 కోట్లతో లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషా,హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కూడా పాల్గొన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. శంకుస్థాపనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, సత్రాజ్ బేగం, మాజీ కార్పొరేటర్ అబూబకర్, సీనియర్ నాయకులు అమర్, కట్ట రఘుపాల్ రెడ్డి, మట్టెడ కుమార్,రవి ప్రసాద్, మల్లారెడ్డి , అధికారులు పాల్గొన్నారు.